తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
సోమవారం
02 మార్చి 2026
పేజీలు : 12
Follow :

## పట్కర్ సమాజ్ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ కౌన్సిలర్‌లకు సన్మానం

### ముఖ్య అతిథిగా హాజరైన టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి



సంగారెడ్డి టౌన్ మార్చి 1 (జనం సాక్షి) నూతనంగా ఎన్నికైన సంగారెడ్డి మున్సిపల్ చైర్మన్ , వైస్ చైర్మన్ లతో పాటు పలువురు కౌన్సిలర్ లను పట్కర్ సమాజ్ ఆధ్వర్యంలో ఆదివారం పాత బస్టాండ్ సమీపం లోని ఎస్ఎస్ కే భవన్ లో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. చైర్ పర్సన్ కూన వనితా సంతోష్, వైస్ చైర్మన్ షఫీ హాఫీజ్ లతో పాటు నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్ లు తోపాజీ వీణా హరీష్, శ్రీకాంత్ గౌడ్, సంగీతా మహేష్ ల ను పట్కర్ సమాజ్ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీపిసిసి ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత్ కిషన్, కాంగ్రెస్ నాయకుడు కూన సంతోష్, పట్కర్ సమాజ్ అధ్యక్షుడు కోనేరీ చందర్, మాజీ ప్రధాన కార్యదర్శి చవాన్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పేట జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు : ఎస్పీ డాక్టర్ వినీత్



నారాయణపేట జిల్లా బ్యూరో మార్చి1(జనం సాక్షి):శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా నారాయణపేట జిల్లా వ్యాప్తంగా ఈ నెల రోజుల పాటు "30 పోలీస్ ఆక్ట్" అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఒక ప్రక టనలో తెలిపారు. ఈ సంద ర్భంగా ఎస్పీ మాట్లాడుతూ 30 పోలీస్ ఆక్ట్ మార్చ్ 31వ తేది వరకు అమల్లో ఉన్నందు న జిల్లాలో పోలీసు అధికా రుల అనుమతులు లేకుండా ఎలాంటి ర్యాలీలు, సమావే శాలు, ఊరేగింపులు, ధర్నా లు వంటి కార్యక్రమాలు, బహి రంగ సభలు, ప్రజలు గుమ్మి గుడి ఉండే విధంగా కార్య క్రమాలు నిర్వహించ డానికి సన్నాహాలు చేయరాదని తెలిపారు.అనుమతులు లేకుండా పై కార్యక్రమాలు నిర్వహించిన నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తప్ప వని తెలిపారు. నిషేధం లో ఉన్న నిబంధనలు తప్పనిసరిగా అందరూ పాటించాలని ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్న ముందస్తు దరఖాస్తు చేసుకునీ అనుమతులు తీసుకోవాలని సూచించారు.

## గ్రామాన్ని అభివృద్ధిలో ముందు వరుసలో నిలుపాలి

### కేంద్ర మంత్రి బండి సంజయ్



కోహెడ మార్చి 01 (జనంసాక్షి ): కేంద్రమంత్రి బండి సంజయ్ సర్పంచ్ ఎన్నికల సందర్భంగా బిజెపి పార్టీకి చెందినవారిని ఏకగ్రీవంగా సర్పంచ్‌గా ఎన్నుకొంటే గ్రామాభివృద్ధి కోసం పది లక్షల నిధులు ఇస్తానని చెప్పిన మాట ప్రకారం ఆదివారం మండలంలోని విజయ్ నగర్ కాలని గ్రామంలో గ్రామస్తుల సమక్షంలో సర్పంచ్ కాతం (సాదుల) అమూల్య -రాజశేఖర్ రెడ్డిను ఏకగ్రీవంగా ఎన్నిక చేసుకొన్న సందర్భంగా కేంద్రమంత్రి బండి సంజయన్న విజయ్ నగర్ కాలని గ్రామానికి విచ్చేసి గ్రామస్థుల సమక్షంలో 10 లక్షల రూపాయల ఎంపీ నిధుల కాపీని సర్పంచ్, పాలకవర్గ సభ్యులకు అందజేశారు. గ్రామాన్ని అభివృద్ధి పథం లో ముందుకు తీసుకువెళ్లాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో సుమారు 40.కోట్లకు పైగా వివిధ అభివృద్ధి పనులు ఇప్పటివరకు నిధులు ఇచ్చానని అన్నారు. ప్రజల కోసం నిరంతరం పనిచేసే తత్వం కలిగిన వ్యక్తే మీ పార్లమెంట్ సభ్యుడని కొంతమంది పనిగట్టుకుని బండి సంజయన్న ఏమి తెచ్చిండు అనేవాళ్లకు నా పనితీరే సమాధానం అని అన్నారు. కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికల్లో సైతం మెజారిటీ 30 సీట్లలో బిజెపి మిగతా4లో

## డబ్బుల కోసం భార్యను పరతో కొట్టి హత్య..

### భార్య హత్య కేసులో నిందితుడి అరెస్ట్

### రామాయంపేట్ సీఐ వెంకట రాజా గౌడ్




మెదక్ జిల్లా బ్యూరో, మార్చి 1 (జనం సాక్షి): డబ్బుల కోసం భార్యను పారతో కొట్టి హత్య చేసిన కేసును రామాయంపేట్ పోలీసులు దాకచక్యంగా ఛేదించారు. ఈ మేరకు నిర్వహించిన మీడియా సమావేశంలో రామాయంపేట్ సీఐ వెంకట రాజా గౌడ్ కేసు వివరాలను వెల్లడించారు.ఆయన తెలిపిన వివరాల ప్రకారం... మిగతా 5లో



## 2 నుంచి యధావిధిగా ప్రజావాణి

### జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్

మెదక్ జిల్లా బ్యూరో, మార్చి 1 (జనం సాక్షి): 2026 మార్చి 02 తేదీ సోమవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో యధా విధిగా ప్రజావాణి కొనసాగుతుందని ప్రజల సద్వినియోగం చేసుకోవాలని మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ఆదివారం ఒక ప్రకట నలో తెలిపారు. ప్రజావాణిపై కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార దిశగా ప్రజావాణి నిర్వహిస్తున్నట్లు జిల్లా అధికారులందరూ సమయపాలనతో తప్పనిసరిగా ప్రజావాణికి హాజరుకావాలని ఈ సందర్భంగా కలెక్టర్ వెల్లడించారు.

## మంబోజి పల్లి సంతలో ఐదు తులాల బంగారు నగల చోరీ

### రూ.8లక్షల విలువ గల నగలు అపహరణ



మెదక్ జిల్లా బ్యూరో, మార్చి 1 (జనం సాక్షి): మెదక్ జిల్లా లోని మంభోజిపల్లి సంతలో 5తులాల బంగారు ఆభరణాలు చోరి అయిన సంఘటన శనివారం సాయంత్రం జరిగింది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రమైన కొల్చారంకు చెందిన చింతలగారి శ్రావణి ప్రవీణ్ భార్య భర్తలు మెదక్ వెళ్లి తిరిగి ప్రయాణం లో సంతలో కూరగాయలు తీసుకోవడానికి వెళ్ళారు. తమ వద్ద ఉన్న హాండ్ బ్యాగులో ఉన్న రూ.8లక్షల విలువ గల 5తులాల బంగారు నగలు నెక్లెస్ 2.5, నల్లపూసలు 2తులలు,మాటిలు,చెవి కమ్మలు అర తులం చోరి జరిగాయి . బాధితులు కొద్దిసేపటి కి హ్యాండ్ బ్యాగ్ చూడగా కనిపించకుండా పోవడంతో కంగుతిన్న బాధితులు మెదక్ లో రూరల్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు. ఈ మేరకు ఎస్సై లింగం కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



## కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

**అందజేసిన ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి**

నాగర్ కర్నూల్, మార్చి 1 (జనంసాక్షి): నాగర్ కర్నూల్ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తిమాజీపేట మండలానికి సంబంధించిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే డాక్టర్. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. పాల్గొన్న లబ్ధిదారులు తమకు అందించిన సాయానికి కృతజ్ఞతలు తెలుపుతూ, ప్రభుత్వానికి మరియు ఎమ్మెల్యే కి ధన్యవాదాలు తెలిపారు. చివరిగా, ప్రజల సంక్షేమం కోసం మరింత సమర్థంగా పనిచేసేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, అందరూ కలిసి రాష్ట్రాభివృద్ధికి తోడ్పడాలని ఎమ్మెల్యే డాక్టర్. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తిమాజీపేట మండల్ ప్రెసిడెంట్ వెంకట్ రామ్ రెడ్డి, పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, మండల ముఖ్య నాయకులు, ప్రభుత్వ అధికారులు, లబ్ధిదారులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## యాక్తపురం గ్రామంలో ఇందిరమ్మ గృహప్రవేశం




ఎర్రవల్లి, మార్చి 1 (జనం సాక్షి): మాజీ శాసనసభ్యులు డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్ ఆదేశానుసారం కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు వెళ్లి ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి నిరుపేదల జీవితకాల కోరిక నెరవేర్చి పేదల పాలిట దైవంగా నిలుస్తున్నారు. అల్లంపూర్ నియోజకవర్గం లో ప్రతి గ్రామంలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టి సంక్షేమ పథకాలలో ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డులు సన్న బియ్యం పథకాల అమలు చేస్తున్నందుకు అలంపూర్ నియోజకవర్గ ప్రజలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి మరియు అల్లంపూర్ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎర్రవల్లి మండల అధ్యక్షుడు వెంకటేష్ ఎర్రవల్లి మాజీ సర్పంచ్ జోగుల రవి కొండపేట మాజీ సర్పంచ్ నరసింహ యాక్త పూర్ సర్పంచ్ విజిత బిసి రెడ్డి ధర్మవరం సర్పంచ్ మధు నాయుడు ఆదాము శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎస్ఆర్ఆర్ కన్వెన్షన్ ప్రారంభం

**ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి**
**ఆలంపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు విజయుడు**

అలంపూర్ మార్చి 1 (జనం సాక్షి): జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం అయిజ పట్టణ కేంద్రంలో నూతన ఎస్ఆర్ఆర్ కన్వెన్షన్ ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు రాఘవరెడ్డి ఆహ్వానంతో ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి అలంపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు విజ యుడు. ఆదివారం ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం రాఘవరెడ్డి కుటుంబ సభ్యులు కలిసి ఎమ్మెల్సీ ఎమ్మెల్యే చైర్మన్, వైస్ చైర్మన్, ఐజ మండల బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్‌కి శాలువాతో సన్మానం చేశారు. ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే మాట్లాడుతూ, "పట్టణ కేంద్రంలో వివాహాలు చేసుకునే ందుకు అనుకూలంగా ఎస్ఆర్ఆర్ కన్వెన్షన్ ప్రారంభం కావడం సంతోషకరం అన్నారు. ఉన్నది ఇది స్థానికులకు మంచి సౌకర్యంగా మారుతుంది" అని అన్నారు. ఈ కార్యక్రమంలో అయిజ మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు,బీఆర్ఎస్ పార్టీ నాయకులు, అడ్వకేట్ వేమారెడ్డి జొల్లబ్బాయి.. ఏ క్లాస్ పురం నరసింహారెడ్డి మల్లయ్య. భద్రయ్య కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.



# డిజిటల్ మార్కెటింగ్‌తో మహిళలు ఆర్థికంగా ఎదగాలి

**జిల్లా బీజేపీ అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి..**

రామచంద్రపురం ,మార్చి 1(జనం సాక్షి) భారతి నగర్ డివిజన్‌లో డీఎంఎస్ సమృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డిజిటల్ మార్కెటింగ్ ప్రదర్శనశాలను జిల్లా బీజేపీ అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని సంస్థ ఫౌండర్ డా. అశ్లీషా ఏదల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గోదావరి అంజిరెడ్డి మాట్లాడుతూ మహిళలు స్వయం సమృద్ధి సాధించాలంటే ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. డీఎంఎస్ సమృద్ధి సంస్థ మహిళలకు డిజిటల్ మార్కెటింగ్‌లో శిక్షణ అందిస్తూ వారి ఆర్థిక అభివృద్ధికి తోడ్పడటం అభినందనీయమని పేర్కొన్నారు. ఇప్పటికే ఎనిమిది సంఘాలను ఏర్పాటు చేసి హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో మహిళలకు డిజిటల్ మార్కెటింగ్ పద్ధతులు నేర్పించడం సంతోషకర విషయమని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో మహిళలు డిజిటల్ వేదికలను వినియోగించుకొని స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించుకోవాలని ఆమె





సూచించారు. కార్యక్రమంలో డీఎంఎస్ సంస్థ అధ్యక్షురాలు రమా శ్రీనివాస్, గ్రోత్ ఆఫీసర్ వాసంతి చందా, ట్రైనింగ్ ఆఫీసర్ సుజిత, ట్రెజరర్ అనిత, సభ్యులు జ్ఞానేశ్వరి పాల్గొన్నారు.



## ప్రతిరోజు మధ్యాహ్నం రోగి సహాయకులకు సత్యసాయి అన్న ప్రసాద పంపిణీ

**గత 7 సంవత్సరాలుగా కొనసాగింపు**

నాగర్ కర్నూల్, మార్చి 1 (జనంసాక్షి): భగవాన్ శ్రీ సత్యసాయిబాబా కృపాకటాక్షలతో శ్రీ సాయి ప్రశాంతి చారిటబుల్ సేవా ట్రస్ట్, భగవాన్ శ్రీ సత్యసాయి నిత్య అన్నదాన ట్రస్ట్, సత్యసాయి సేవా సమితి వారి ఆధ్వర్యంలో ప్రతిరోజు మధ్యాహ్నం 12:30 గంటలకు నాగర్ కర్నూల్ ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి ఆవరణలో గల సత్యసాయి అన్నప్రసాద కేంద్రంలో రోగి సహాయకులకు ఒకపూట సంపూర్ణ భోజనం అందిస్తున్నట్లు ట్రస్ట్ చైర్మన్ ఎలిమే ఈశ్వరయ్య తెలిపారు. గత ఏడు సంవత్సరాల నుండి అన్నప్రసాద కార్యక్రమం ప్రతిరోజు నిర్విరామంగా కొనసాగిస్తున్నట్లు ఆయన తెలిపారు. మధ్యాహ్న సమయంలో 120 నుండి 150 మంది వరకు రోగి సహాయకులకు భోజనం అందజేస్తామని తెలిపారు. ప్రత్యేకంగా పండుగలు, ఉత్సవాలు ఉన్న రోజు అధిక మొత్తంలో అన్న ప్రసాద పంపిణీ చేస్తామన్నారు. ఈ ప్రాంత వాసులు తమ కుటుంబ సభ్యుల వివాహ దినోత్సవం, పుట్టినరోజు, ఇతర సందర్భాల పేరిట స్వయంగా కుటుంబ సభ్యులు వచ్చి అన్నప్రసాదాన్ని అందజేయొచ్చని అని తెలిపారు. ఆదివారం నాడు వాస ఈశ్వరయ్య పేరిట అన్న ప్రసాద పంపిణీ చేశామని తెలిపారు. దాతలు,సేవకులు మరిన్ని వివరాలకు 9441303182 లో సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో గంధం సాయి ప్రకాష్, పాండు, రంగారావు, ఈ.బాలయ్య, పోల నాణ్యం, పోల రాము, శేఖరచారి, లక్ష్మణ్, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.



## మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిధులకు సన్మానం



చేర్యాల (జనంసాక్షి) మార్చి 01 : ఇటీవల జరిగిన రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల్లో గెలుపొందిన వైస్ చైర్మన్ మేడిశెట్టి ఉమా శ్రీధర్,5వ వార్డు కౌన్సిలర్ వెలుగల దుర్గయ్య తో పాటు కొమురవెల్లి దేవస్థానం డైరెక్టర్ వెలుగల మల్లేశం లకు మున్నూరు కాపు సంఘం చేర్యాల పట్టణ కమిటీ ఆద్వర్యంలో ఆదివారం సంఘం భవనంలో ఘనంగా శాలువాలతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాజీ ఎంపీపీ మేడిశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ.. ప్రజలతో మమేకమై వారికి కావాల్సిన అవసరాలను మున్సిపాలిటీ తరపున తీర్చి మీరు భవిష్యత్తులో మరింత పై స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. వారికి సంఘం తరపున అభినందనలు తెలిపారు.

కార్యక్రమంలో ఉపాధ్యక్షులు వెలుగల రాజు, కోశాధికారి దాసరి సమ్మయ్య, సహాయ కార్యదర్శి దాసరి నర్సింహులు, కార్యవర్గ సభ్యులు పిల్లి లక్ష్మణ్, కొట్టె బాలమల్లయ్య, గాండ్ల వెంకటేశం, ఖాత వెంకటేశం, అవుశర్ల కిష్టయ్య, బండ్ల రాములు, మామిడాల వంశీధర్,బోనగిరి సత్తయ్య,ఉట్లపల్లి కృష్ణమూర్తి,వెలుగల నారాయణ, యువజన సంఘం కార్యవర్గ సభ్యులు, మున్నూరు కాపు మాజీ అధ్యక్షులు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## సమ్మె బాటలో విద్యుత్ మీటర్ రీడర్లు



చేర్యాల (జనంసాక్షి) మార్చి 01 : చేర్యాల విద్యుత్ మీటర్ రీడర్ల తమ డిమాండ్ల సాధన కోసం ఆదివారం నుంచి సమ్మె బాట పట్టారు. స్పాట్ బిల్లింగ్ పనులను పూర్తిగా బందు చేస్తూ చేర్యాల,మద్దూరు, దుల్మిట్ట,కొమురవెల్లి మీటర్ రీడర్స్ చేర్యాల సబ్ డివిజన్ కార్యాలయం ఎదుట నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు.

గత కొన్ని ఏళ్లుగా అతి తక్కువ వేతనాలతో పనిచేస్తున్నామని, పని భారాన్ని పెంచి యాజమాన్యం వేధిస్తోందని వారు తెలిపారు. పీస్ రేట్ మీటర్ రీడర్స్ కార్మికులకు జీఓ 11 ప్రకారం కనీసం వేతనం ఇవ్వాలని, ఎన్ పీడీసీఎల్ తరహాలో 30 రోజుల పని దినాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నజిరుద్దీన్, రాజు, శివ , సందీప్, అలీం, సిద్దు, వంశీ,వెంకటేష్, మీటర్ రీడర్ కార్మికులు పాల్గొన్నారు.

# కంకర పరిచారు.. తారుమరిచారు..

**ఆందోళన వ్యక్తం చేస్తున్న బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు ఇస్లావత్ సక్రు నాయక్**

**ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోని రోడ్డు కాంట్రాక్టర్**



వెల్దండ మార్చి 01 ( జనంసాక్షి ) : వెల్దండ మండల పరిధిలోని మర్రి గుంత తండాకు వెళ్లే దారిపై కంకర పరిచి.. తారుమరచారని ఆ గ్రామ బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు సక్రు నాయక్ ఆందోళన వ్యక్తం చేశారు. గొల్లోనిపల్లి నుంచి మర్రిగుంత తండా వరకు కంకర పరిచి సంవత్సరం గడుస్తున్నా.. నిర్మాణం చేపట్టకపోవడంతో, వాహనదారులు, ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఈ సందర్భంగా సక్రు నాయక్ మాట్లాడుతూ.. ప్రతిరోజు ఎవరో ఒకరు ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురికావాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని కాంట్రాక్టర్, మరియు అధికారులకు ఎన్నిసార్లు చెప్పిన పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి ఈ కంకర రోడ్డుకు తారు వేసి తమకు సౌకర్యవంతమైన ప్రయాణానికి అవకాశం కల్పించాలని, సక్రు నాయక్ మరియు, మర్రిగుంత తండా గ్రామస్తులు కోరుతున్నారు.





## తూప్రాన్ గీతా స్కూల్‌లో ఫేర్ వెల్ వేడుకలు

తూప్రాన్ మార్చి 1(జనం సాక్షి): తూప్రాన్ గీతా స్కూల్ లో పదవతరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం జరిగింది. పాఠశాల ప్రాంగణంలో జరిగిన వేడుకల్లో తొమ్మిదవ తరగతి విద్యార్థులు పదవ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు పలికారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. పాఠాలు బోధించిన ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్ పర్సన్ పి. ఉష మాట్లాడుతూ... ఉన్నత చదువులు చదివి దేశ సేవలో భాగం కావాలని కోరారు. క్రమశిక్షణతో ఉంటూ తల్లిదండ్రుల కలలను నిజం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కరెస్పాండెంట్ పి. రామాంజనేయులు, డైరెక్టర్లు భరత్, మౌనిక, రాఘవేందర్ గౌడ్, నారాయణ గుప్త ప్రిన్సిపాల్ రజనీష్ గౌతమ్ ఇంచార్జి ప్రిన్సిపాల్ ప్రేమ్ రాజ్ మరియు ఉపాధ్యాయులు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## మల్కాపూర్‌లో 390 స్వచ్ఛభారత్

తూప్రాన్ మార్చి 1 (జనం సాక్షి): మండలం లోని మల్కాపూర్ ఆదర్శ గ్రామంలో 390 వ వారం స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని గ్రామ శివారులోని పల్లె ప్రకృతి వనం, ఫంక్షన్ హాల్ సమీపంలో చేపట్టడం జరిగింది. సీసీ రోడ్డుకు ఇరువైపులా ఏపుగాపెరిగిన ముళ్ల పొదలను తొలగించడంతోపాటు, ఫంక్షన్ హాల్ లో చెత్తాచెదారాన్ని చీపుర్లతో ఊడ్చి శుభ్రపరిచారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ స్వామి, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, వార్డు సభ్యులు జిన్న కృష్ణ, మన్నె తిరుపతి, సరిత పరమేష్ గౌడ్ , పిట్ల వేణు, ఫీల్డ్ అసిస్టెంట్ కనకరాజు,మేకిన్ యువత,పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.





## పలు శుభకార్యాలకు హాజరైన మాజీ మంత్రి

**గృహ ప్రవేశ వేడుకల్లో..**

వనపర్తి బ్యూరో మార్చ్ 1 జనంసాక్షి

వనపర్తి పట్టణం 10 వ వార్డుకు చెందిన ఆర్టిసి ఎడిసి రాజేష్ కుమార్ ,నూతన గృహ ప్రవేశానికి,మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలిపారు. మాజీ మంత్రి వెంట వాకిటి శ్రీధర్, పలస రమేష్ గౌడ్, లక్ష్మీనారాయణ, కౌన్సిలర్స్ భారతి ప్రేమాత్ రెడ్డి, పి శ్రీకర్ గౌడ్, పెద్ద ముక్కుల రవి, తదితరులు పాల్గొన్నారు.


**పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయ దంపతులకు సన్మానం**



మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, ఉపాధ్యాయులుగా పదవీ విరమణ చేసిన సుక్క.శేఖర్ దంపతులను ఘనంగా సన్మానించి అభినందించారు. వనపర్తి ఆర్.జి గార్డెన్‌లో జరిగిన అభినందన సభలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, మాట్లాడుతూ సుక్క.శేఖర్ ఉపాధ్యాయునిగా కొనసాగుతూనే తమ సామాజిక వర్గం(కులం) కోసం అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడంతో సామాజిక సేవలను చేసారని అన్నారు. వృత్తికి విరమణ కానీ సేవకు కాదన్న సత్యాన్ని నిజం చేస్తూ పూర్తి సమాజ సేవకోసం పూర్తి సమయాన్ని కేటాయిం చాలని కోరుకున్నారు. నిరంజన్ రెడ్డి వెంట పలుస.రమేష్ గౌడ్, వాకిటి.శ్రీధర్,బైరోజు.చంద్రశేఖర్, ఉందేకోటి.నాగేందర్,రామన్ పాడు.వెంకటస్వామి తదితరులు ఉన్నారు.

**నూతన గృహ ప్రవేశాలకు హాజరైన మాజీ మంత్రి**

వనపర్తి పట్టణం రామ్ నగర్ 11 వ వార్డుకు చెందిన మండ్ల శ్రీకాంత్ - మండ్ల వీణ దంపతుల,నూతన గృహ ప్రవేశానికి,మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. గోపాల్ పెట్ మండలం, చెన్నూరు గ్రామానికి చెందిన మెకానిక్ నాగరాజు ఆహ్వానం మేరకు వారి నూతన గృహ ప్రవేశంలో పాల్గొని శుభాకాంక్షలు తెలియ జేశారు.మాజీ మంత్రి వెంట సర్పంచ్ సభావత్ శారద, సురేష్ నాయక్, శ్రీనివాస్ రెడ్డి, రాంబాబు,నాగరాజ్,శివరాములు,దానయ్య, పర్వతాలు, మధు, తదితరులు, పాల్గొన్నారు.



## పక్షవాత బాధితురాలికి 'వికలాంగుడు' సహాయం



చేర్యాల (జనంసాక్షి) మార్చి 01 : చేర్యాల పట్టణంలోని మొండిచింత కాలనీకి చెందిన నిమ్మ లచ్చవ్వ ఇటీవల మెదడులో రక్తం గడ్డ కట్టి పక్షవాత బారినబడి ఎడమ చేయి, ఎడమ కాలు పడిపోయి ఇంటి వద్ద ఫిజియోథెరపీ చికిత్స తీసుకుంటుంది. నిరుపేద కుటుంబీకులు వృద్ధురాలు లచ్చవ్వకు కుమారులు లేక ఇద్దరు కూతుర్ల మీదనే ఆధారపడి జీవిస్తుంది. లచ్చవ్వను వాకర్ స్టాండ్ తో నడిపించాలని వైద్యులు తెలుపగా విషయాన్ని వృద్ధురాలి కుమార్తె అదే కాలానికి చెందిన తుమ్మలపల్లి అనిల్ వికలాంగుడుకి తెలుపగా వెంటనే అతను తన వద్దనున్న ఒక వాకర్ స్టాండ్ ను వృద్ధురాలు ఇంటికి వెళ్లి ఆమెకు అందజేసి తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం కుటుంబ సభ్యులు వికలాంగుడికి కృతజ్ఞతలు తెలిపారు.

## పేట మండల ఎంఇఒగా వెన్ను శేఖర్



పెద్ద శంకరంపేట మర్చ్ 1 (జనం సాక్షి)

పెద్ద శంకరంపేట మండల నూతన విద్యాధికారిగా వెన్ను శేఖర్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల డి వెంకటేశం పదవి విరమణ పొందడం తో ఆయన స్థానంలో నూతన మండల విద్యాధికారిగా వన్నె శేఖర్ పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ విద్యాధికారి డి వెంకటేశం, ఎమ్మార్సీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంఆర్‌పిఎస్ అమర వీరులకు ఘన నివాళులు

**అలంపూర్ మార్చి 1 (జనం సాక్షి)**

నేడు మాన్య మంద కృష్ణ మాదిగ ఆదేశానుసారంగా...ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణ సాధనలో అసువులు బారిన లిమాదిగ అమర వీరులకు వడ్డే పల్లి మండలం శాంతి నగర్‌లోలి అమర వీరుల స్థూపం దగ్గర ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షులు పైపాడ్ యేసేపు ఆధ్వర్యంలోలి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యమానికి ముఖ్య అతిథులుగా....ఎంఆర్‌పిఎస్ జాతీయ కార్యదర్శి కొంకల భీమన్న మాదిగ, మీస్రా జిల్లా కన్వీనర్, ఎంఆర్‌పిఎస్ జిల్లా మాజీ అధ్యక్షులు ఐజ రాజు మాదిగలు పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ,... లిమాన్య శ్రీ మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో... భాగస్వాములైమాదిగలచిరకాల ఆకాంక్ష అయినూజ వర్గీకరణ సాధన పోరాటం లో భాగంగా తమ ప్రాణాలు అర్పించిన అమర వీరులను స్మరించు కోవడం మన బాధ్యత, వారి త్యాగ ఫలమే నేడువర్గీకరణసాధ్యమైందన్నారు. ఈ కార్యక్రమం లో ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షులు యేసేపు, కోయిల్దిన్నె శేఖర్, రవిచందర్, గ్యాంగ్ రవి,రాజు తిమ్మప్ప,పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.





## బాలికల హాస్టల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన కాంగ్రెస్ నేత మట్ట వెంకటయ్య గౌడ్

వెల్దండ మార్చి 01 (జనంసాక్షి) :
వెల్దండ మండల కేంద్రంలోని మోడల్ బాలికల హాస్టల్ ను పరిశీలించిన కాంగ్రెస్ నేత మట్ట వెంకటయ్య గౌడ్ ఆదివారం ఆకస్మికంగా సందర్శించి విద్యార్థినులతో కలిసి భోజనం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యార్థులకు మెస్ ఛార్జీలు పెంచిందని అన్నారు, నాణ్యమైన మధ్యాహ్న భోజనం, స్నాక్స్, తదితర విషయాలపై విద్యార్థులను ఆరాతీశారు. పోటీ పరీక్షల్లో వంద శాతం ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ముదిగొండ రమేష్,సిబ్బంది మంజుల,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మట్ట భరత్,విద్యార్థులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మాదిగ అమరవీరులకు ఘనంగా నివాళులు



వెల్దండ మార్చి 01 (జనంసాక్షి) : మాదిగ అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివని నాయకులు పోలే అశోక్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు గెల్వయ్య అన్నారు. వెల్దండ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు ఆదివారం మాదిగల అమరవీరుల చిత్రపటాలకు ఎమ్మార్పీఎస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పోలే అశోక్ మాట్లాడుతూ.. మాదిగ అమరవీరుల త్యాగం, మందకృష్ణ మాదిగ 30 ఏళ్ల పోరాటం ద్వారా మాదిగ రిజర్వేషన్ వర్గీకరణ సాధించుకున్నామని తెలిపారు. గత 75 సంవత్సరాలుగా రాని విద్యా ఉద్యోగ అవకాశాలు నేడు వర్గీకరణ తర్వాత పొందుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో దూళ్ళ చిన్న పెద్దయ్య, ఈదులపల్లి శ్రీనివాస్, వెంకటేష్, లక్ష్మణ్ ప్రకాష్, పకాడీ మహేష్ పాల్గొన్నారు.

## అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో.. ఆత్మీయ సన్మానం

పెబ్బేరు మార్చి 1 (జనం సాక్షి)
పెబ్బేరు అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఇటీవల గెలుపొందిన కౌన్సిలర్లకు ఆదివారం పార్టీలకతీతంగా ఆత్మీయ సన్మానం నిర్వహించారు. ఎన్నికల్లో ప్రజాభిమానాన్ని చురగొని గెలుపొందిన ఎస్సీ ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన కౌన్సిలర్లకు పూలదండ శాల్వలతో ఘనంగా సన్మానించారు. 1,4,5,6,7,10 వార్డులకు చెందిన కౌన్సిలర్లుఎద్దుల కరుణశ్రీ సాయినాథ్, దాసరి జములమ్మ ,భాగ్యలక్ష్మి శివ కుమార్, తాటికొండ కృష్ణ, శివసాయి మంగరాయి మన్యం ను సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రజా క్షేత్రంలో గెలుపొందడంతో పాటు ప్రజలకు చేసిన అభివృద్ధి చిరకాలం గుర్తింపు పోతుందని మాది మున్సిపల్ చైర్మన్ కౌన్సిలర్ ఎద్దుల కరుణశ్రీ సాయినాథ్ తమ అనుభవాలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అంబేద్కర్ సంఘం సభ్యులు, విద్యావంతులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



# శాస్త్రానికే మూలం విశ్వనాథ

- శాస్త్రి శత జయంతి ఉత్సవ సభలో పుష్పగిరి పీఠాధిపతి
- అభినవోదండ విద్యా శంకర భారతి స్వామి స్వామీజీ



శివ్వంపేట మార్చి 1 జనంసాక్షి : దక్షిణ భారత పీఠం శృంగేరి ఆస్థాన పండితులు శాస్త్రుల విశ్వనాథ శాస్త్రి సంగీతా, సాహిత్య, వేదం, పురోహిత్య అన్ని రంగాలలో వారి శిష్యులను ఉత్తములుగా తీర్చిదిద్దారని పుష్పగిరి పీఠాధిపతి శ్రీ అభినవోద్దండ విద్యా శంకర భారతి స్వామీజీ స్పష్టం చేశారు. తెలంగాణ వైతాళికులు, జ్ఞాన నిధి, అభినవ విద్యారణ్య బిరుదాంకితులు, శివంపేట మట్టి బిడ్డ శాస్త్రుల విశ్వనాథ శాస్త్రి శతజయంతి మహోత్సవాలు ఆదివారం జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమాలతో ఘనంగా ముగిసాయి. విశ్వనాథ శాస్త్రి యొక్క శత జయంతి మహోత్సవాలకు పుష్పగిరి పీఠాధిపతి విద్యా శంకర భారతి స్వామీజీ ప్రత్యేకంగా హాజరై శత జయంతి ఉత్సవాలకు వచ్చిన భక్తులకు అనుగ్రహ భాషణం చేశారు. శాస్త్రమే అన్నిటికీ మూలాధారమని, శాస్త్రరూపంలో విశ్వనాథ శాస్త్రి విముక్తి పొంది ఉన్నారన్నారు. బ్రహ్మజ్ఞానాన్ని పొందిన జ్ఞాని విశ్వనాథ శాస్త్రి అని అన్నారు. విజ్ఞాన స్వరూపానికి అద్భుత శక్తి కేంద్రంగా శివ్వంపేట మారిందని, ఆ స్మృతికి ఇది ప్రత్యక్షంగా అమ్మవారు భగలాముఖి శక్తిగా మారిందన్నారు. ఈ కలియుగంలో వేదాంత విజ్ఞానం ఏకాంతంగా లేదని,మనం ఈ రోజు సెల్ ఫోన్ తో సాంప్రదాయ జీవనం గడపలేని స్థితిలో వెళ్లిపోయామని పీఠాధిపతి విశదీకరించారు. శివంపేట శక్తి కేంద్రం నుంచి ధార్మిక కార్యక్రమాలకు కోసం ఏది కోరిన చేయడానికి పుష్పగిరి శంకర పీఠం సిద్ధంగా ఉంటుందని పీఠాధిపతి పేర్కొన్నారు. ఇప్పటికీ శక్తి కేంద్రానికి రెండు పర్యాయాలు వచ్చామని, మూడవసారి చంద్రమౌళి పీఠాధీశ్వరులుగా త్వరలోనే వచ్చి దర్శనం చేసుకుంటామన్నారు. మనమందరం శ్రద్ధ, జిజ్ఞానం కలిగే ప్రయత్నాలు చేయాలని, ఈ సభ 100 సంవత్సరాల చరిత్రకు తార్కానంగా నిలిచిందని, అలాగే భవిష్యత్ తరాలకు కూడా ఇది దిక్సూచిగా మారుతుందన్నారు. పీఠాధిపతి భాషణం ముందు పండిత సత్కారం పొందిన వారిలో కంచి నుంచి శ్రీపాద సుబ్రమణ్య శర్మ, హైదరాబాద్ నుంచి తాడేపల్లి పతాంజలి, నిజామాబాద్ నుంచి గంగవరం నారాయణ శర్మ, విద్యారణ్యం, హైదరాబాద్ వేద పాఠశాల నిర్వాహకులు శశిభూషణ సోమయాజి లను ప్రత్యేక శాలువాలతో సత్కారించి, మెమెంటోలను అందజేశారు. అంతకుముందు యాదగిరిగుట్ట దేవస్థానం సత్యనారాయణ స్వామి మండల ప్రధాన అర్చకులు గౌరీభట్ల సత్యనారాయణ శర్మ శాస్త్రుల విశ్వనాథ శాస్త్రి పై ఉన్న గురుభక్తితో ప్రత్యేకగేయం రచించగా, సంగీత విద్వాంసులు, ప్రముఖ సినీ గాయకులు కోమాండూరి రామాచారి తన గానంతో సభను అలరించారు. శాస్త్రి గారి శత జయంతి ఉత్సవాల సందర్భంగా వేద పాఠశాల మొదటి విద్యార్థి ధరోర్ పురుషోత్తమ శర్మ, గంగవరం రామశర్మ, కాసుల చంద్రశేఖర శర్మ పర్యవేక్షణలో శాస్త్రుల విశ్వనాథ శాస్త్రి కుమారులైన దేవదత్త శర్మ, శాస్త్రుల వెంకటేశ్వర శర్మ, శాస్త్రుల వామనశర్మల ఆధ్వర్యంలో మొదటగా గణపతి హోమం శ్రీ సూక్త హోమం, పురుష సూక్త హోమం, దుర్గా హోమం, రుద్రహోమాలను ప్రముఖ వేద పండితుల మంత్రాల మధ్యన వైభవంగా పూజాది క్రతులను జరిపారు. అలాగే శ్రీ చక్ర అర్చన ప్రసిద్ధ పురాణ ప్రవచనకర్త పురాణం మహేశ్వర శర్మ పర్యవేక్షణలో జరిగింది. అయితే పూజలు ముగిసిన తర్వాత భక్తులకు అమ్మవారి తీర్థప్రసాదలను అందజేసి, బ్రాహ్మణ వేద పండితులకు, భక్తులకు వేరువేరుగా అన్నదానం చేశారు. శివంపేట మాజీ సర్పంచ్ బగలాముఖి శక్తిపీఠం స్థలదాత పబ్బా రమేష్ గుప్తా, మాజీ జెడ్పిటిసి పబ్బా మహేష్ గుప్తా, స్థానిక సర్పంచ్ రాజిపేట వెంకటేశ్వర్, బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు లక్ష్మీ నరసయ్య, చిన్నగొట్టి ముక్క సర్పంచ్ నారాయణరావు, నాయకులు కిషన్ రావు, కొండల్ రావు, వేద పండితులు మల్లోజుల శంకర శర్మ, వేలేటి పశుపతి శర్మ, లద్దారం చంద్రమౌళి శర్మ, మంగళంపల్లి శ్రీనివాస్ చర్మ, వేలేటి సిద్ధ రామ శర్మ, మడుగుల పురుషోత్తమ శర్మ, మడుగుల సర్వోత్తమ శర్మ, పురాణం మహేశ్వర శర్మ, పురాణం శ్రీనివాస్ శర్మ, రొట్టెమద్ది శంకర్ శర్మ, మల్లోజుల హరికృష్ణ శర్మ, శాస్త్రుల పురుషోత్తమ శర్మ, శాస్త్రుల కుమార శర్మ, వికాస్ శర్మ, శ్రీహర్ష శర్మ, చరణ్ శర్మ, శ్రీవత్సవ శర్మ లతోపాటు మరో 50 మంది వరకు నాటి పూర్వ విద్యార్థులు నేటి వేద పండితులు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి



మక్తల్, మార్చి 01 (జనంసాక్షి)
మక్తల్ మండలం జౌళాపురం గ్రామ బీజేపీ నాయకులు గత సర్పంచ్ ఎన్నికల్లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డిని మా గ్రామానికి జక్లేర్ వెళ్ళే రహదారి గుంతలమయమైందని మరమ్మతులు చేయాలని కోరగా బీజేపీ సర్పంచ్ అభ్యర్థిని గెలిపిస్తే ఖచ్చితంగా సొంత నిధులతో మరమ్మత్తు చూపిస్తానని ఇచ్చిన మాట ప్రకారం ఆదివారం రోజు భూమిపూజ చేసి మరమ్మతుల పనులును బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి ప్రారంభించారు. అదేవిధంగా సామాన్ పల్లి, కాట్రేవుపల్లి గ్రామాల్లో హైమాక్స్ లైట్ల ఏర్పాటుకు భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన సొంత నిధులతో పనులు చేపట్టనున్నట్లు ఆయన వెల్లడించారు. గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ద్వారా నిధులను తీసుకొచ్చి అభివృద్ధి చేస్తామని అన్నారు. పాలమూరు పార్లమెంటు సభ్యులు డీకే అరుణమ్మ నాయకత్వంలో ప్రత్యేక నిధులు తీసుకురానున్నట్లు ఆయన తెలిపారు. నూతనంగా ఎన్నికైన సర్పంచులు వార్డు సభ్యులు గ్రామాల అభివృద్ధికి కట్టుబడి పని చేయాలని ఆయన సూచించారు. ఎక్కడ ఏ సమస్య ఉన్నా సమస్యల పరిష్కారానికి తనవంతు పూర్తి సహకారం అందజేస్తానని బీజేపీ రాష్ట్ర నాయకులు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జౌళాపురం సర్పంచ్ మహాదేవమ్మ, బాలకిష్టప్ప, ఉపసర్పంచ్ హన్మంతు, బీజేపీ మక్తల్ మండల అధ్యక్షులు ప్రతాప్ రెడ్డి, నారాయణ పేట జిల్లా బీజేపీ ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి శ్రీరామ్, జక్లేర్ శేఖర్ రెడ్డి, నర్వ మండల బీజేపీ నాయకులు మాజీ ఎంపీటీసీ నీరజ్, నర్వ మండల ప్రధాన కార్యదర్శి విజయ్ రామ్ (లంకల్ ఉప సర్పంచ్) కోశాధికారి నాగన్న గారి యాదవ రెడ్డి, బీజేపీ నాయకులు రాంపురం నరసింహ,చాకలి బోజన్న, పల్లె రాంరెడ్డి, వాసా సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాన్ని అభివృద్ధిలో ముందు వరుసలో నిలుపాలి

కార్పొరేటర్లు గెలిచిన కొంతమంది కుటిల ప్రయత్నాలు బెడిసికొట్టి అమ్మవారి ఆశీర్వాదంతో ప్రజల దీవెనలతో మొదటిసారిగా మేయర్ సీటు సాధించామని అన్నారు. కరీంనగర్ పార్లమెంట్ వ్యాప్తంగా అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. అలాగే అన్ని గ్రామాల అభివృద్ధికి సహకరిస్తూనే బిజెపి సర్పంచ్ లు గెలిచిన గ్రామాలకు పెద్దఎత్తున అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు సమకూర్చేందుకు సహకరిస్తానని తెలిపారు. విజయ్ నగర్ కాలని గ్రామానికి ఏకగ్రీవంగా బిజెపి సర్పంచ్ ఇచ్చినందుకు ఇచ్చిన 10.లక్షల నిధులతో పాటుగా మరో 15 లక్షల సిసిరోడ్లకు నిధులు అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కోమటి రెడ్డి రాంగోపాల్ రెడ్డి, జిల్లా నాయకులు ఖమ్మం వెంకటేశం, సర్పంచ్ లు మ్యాకల స్వర్ణ లత – సురేందర్ రెడ్డి, పకిడె సంపత్, వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు, కార్యదర్శులు, వార్డు సభ్యులు, నాయకులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వేద పాఠశాలకు నా వంతు సహకారం అందిస్తా

## మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు




శివ్వంపేట మార్చి 1 జనంసాక్షి : నాడు మండల కేంద్రమైన శివంపేటలో కొనసాగిన వేద పాఠశాలకు నా వంతు సహకారం అందిస్తానని మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు స్పష్టం చేశారు. శృంగేరి పీఠం ఆస్థాన పండితులు, అభినవ విద్యారణ్య బీరుదాంకితులు శాస్త్రులు విశ్వనాథ శాస్త్రి శతజయంతి ఉత్సవాలకు ఆదివారం మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ హాజరై సభను ఉద్దేశించి మాట్లాడారు. మన సంస్కృతి సాంప్రదాయాలను మనమే కాపాడుకోవాలని, కొల్చారంలో మల్లినాథ సూరి స్మృతి వనానికి నా వంతు తోడ్పాటును తప్పకుండా అందిస్తానన్నారు. అదేవిధంగా దేవాలయాల ప్రాంగణంలో పరిశుభ్రత పాటించాలని ప్లాస్టిక్ ను నిరోధించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఆ తర్వాత విశ్వనాథశాస్త్రి శత జయంతోత్సవాల కార్యనిర్వహకులు శాస్త్రుల దేవ దత్త శర్మ, వెంకటేశ్వర శర్మ, శాస్త్రుల వామన శర్మ ల ఆధ్వర్యంలో రఘునందన్ రావు ను శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. అలాగే ఇదే కార్యక్రమానికి హాజరైన మాజీ తెలంగాణ సీఎంవో చీఫ్ సెక్రటరీ సింగయపల్లి నర్సింగరావు ను కూడా శాస్త్రి గారియొక్క కుమారులు శాలువాతో సత్కరించి జ్ఞాపకను అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్, స్థానిక నేతలు కొండల్ రావు, వంజరి శ్యామ్, బీఆర్ఎస్ నాయకులు పబ్బా రమేష్ గుప్తా, స్థానిక సర్పంచ్ వెంకటేశ్వర్, టిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు ముద్దగల్ల లక్ష్మీ నరసయ్య వేద పండితులు తదితరులు పెద్ద సంఖ్యలో ఉన్నారు.

# మాజీ మున్సిపల్ చైర్మన్‌ని పరామర్శించిన కంఠారెడ్డి



మెదక్, మార్చి 1 (జనం సాక్షి ): మెదక్ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్ పైన రాజకీయ కక్ష సాధింపు చర్యలో భాగంగా అక్రమ కేసు లు బనాయించి శనివారం తెల్లవారుజామున పదుల సంఖ్యలో మెదక్ టౌన్ పోలీస్ లు మల్లికార్జున్ గౌడ్ గారి ఇంట్లో చొరబడి అన్యాయంగా, మెదక్ ఎమ్మెల్యే అండదండలతో అక్రమంగా అరెస్ట్ చేసి,కుటుంబసభ్యులని భయపెట్టి, అసభ్యంగా ప్రవర్తించి అరెస్ట్ చేసిన విషయం తెలిసి మాజీ మున్సిపాలిటీ ఛైర్మెన్ మల్లికార్జున్ గౌడ్ ని ఆదివారం పట్టణం లోని వారి నివాసం లో స్థానిక కార్యకర్తలతో కలిసి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మెదక్ నియోజకవర్గ ఇంచార్జ్ కంఠారెడ్డి తిరుపతి రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ అత్యధిక స్థానాల్లో విజయం సాధించి మున్సిపాలిటీ కైవసం చేసుకుంటది అని తెలిసి స్థానిక ఎమ్మెల్యే, వారి అనుచరులు, బీఆర్ఎస్ నాయకులపైన పోలీసుల అండతో అక్రమంగా కేసు లు బనాయించి భయభ్రాంతులకు గురిచేసి ఎలాగైనా గెలవాలి అని అడ్డదారులు తొక్కుతున్నారు. మీరెన్ని అక్రమ కేసులు పెట్టినా చివరికి న్యాయస్థానం లో న్యాయమే గెలిచింది. బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలపైన ఎన్ని అక్రమ కేసులు పెట్టిన చివరకు ప్రజల మద్దతు బీఆర్ఎస్ కె ఉందని, రాజకీయంగా ఎదుర్కోలేక ఇలా చిల్లర కేసులతో కక్ష సాధింపు చర్యలతో అక్రమంగా కేసులకు పాల్పడుతున్నారు. ఇకనైనా కక్ష సాధింపు చర్యలు మాని పాలన పైన దృష్టి పెట్టి ప్రజలకు బాగు చేయాలని హెచ్చరించారు. మున్సిపల్ ఎన్నికల సమయంలో అధికారపార్టీ ఎమ్మెల్యే, స్థానిక కాంగ్రెస్ నాయకులు కోడ్ ఉల్లగించిన, డబ్బులు పంపిణీ చేసిన పోలీసులు వారి పైన ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. పోలీసులు అధికారపార్టీ కార్యకర్తలు గా పనిచేస్తున్నారు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల పైన ఎన్ని కేసులు పెట్టిన చివరగా న్యాయ స్థానంలో న్యాయమే గెలుస్తాది అని తెలియజేసారు. పార్టీ నాయకులు ,కార్యకర్తలు అధైర్యపడద్దు మీకు అన్ని రకాలుగా అండగా ఉంటాము అని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కసిరెడ్డి మాణిక్య రెడ్డి, మాజీ పిఏసిఎస్ ఛైర్మెన్ మరియు కల్వకుంట గ్రామ సర్పంచ్ అందే కొండల్ రెడ్డి, బీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పడాల సతీష్, ఏడుపాయల దేవస్థాన మాజీ ఛైర్మెన్ సాతెల్లి బాలాగౌడ్, మాజీ కౌన్సిలర్ మెంగాని నర్సింలు, స్థానిక నాయకులు చంద్రమోహన్ గౌడ్, గంజి నవీన్, వడ్ల నాగరాజు, నాగరాజు, వినయ్, తలారి సంతోష్, మెకానిక్ రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



వెల్దండ గర్ల్స్ హై స్కూల్ 2007-08 టెన్త్ బ్యాచ్

వెల్దండ మార్చి 01 (జనంసాక్షి) : వెల్దండ మండల కేంద్రంలో ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల 2007-08 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు ఆదివారం ఆకృతి గార్డెన్లో ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. 19 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత కలుసుకోవడంతో అలనాటి మధురానుభూతులను గుర్తు చేసుకున్నారు. చిన్ననాటి స్నేహితులను, పాఠాలు బోధించిన ఉపాధ్యాయులను కలుసుకోవడానికి దూర ప్రాంతాల నుంచి తరలివచ్చారు. అనంతరం విద్యా నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ.. ఆ కాలం మాకు కేవలం విద్య నేర్పిన రోజులు మాత్రమే కాదు, గురువుల పట్ల గౌరవం, సమాజం పట్ల గౌరవం, విలువల బాటలు అందించిన బంగారు కాలమని భావోద్వేగంగా గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆనాటి ఉపాధ్యాయులు రాములు, శ్రీదేవి, అనురాధ, తారక రామారావు, మరియు విద్యార్థులు సిర్సగండ్ల శేఖర్, విష్ణు, ఖాదర్, చిరంజీవి, గంగాపురం శేఖర్, రోహిత్, తిరుపతమ్మ, హాసియా, లావణ్య తదితరులు పాల్గొన్నారు.



# కేసీఆర్ కలిసిన టీఎన్జీవోస్ మాజీ అధ్యక్షులు

## వివాహ ఆహ్వాన పత్రిక అందజేత

సంగారెడ్డి, మార్చు 01(జనం సాక్షి)

మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర రావును టీఎన్జీవోస్ సెంట్రల్ యూనియన్ మాజీ అధ్యక్షుడు మామిళ్ళ రాజేందర్ కుటుంబ సభ్యులు, మునిపల్లి మండలం, చిన్నచెల్మెడ గ్రామ మాజి సర్పంచ్ గాడిఖన విజయ భాస్కర్ కుటుంబ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి వివాహ ఆహ్వాన పత్రికను అందజేశారు. ఆదివారం ఎర్రవెల్లి నివాసంలో కుటుంబ సభ్యులతో కలిసి వివాహ ఆహ్వాన పత్రికతో పాటు కేసీఆర్ ఆశీర్వాదం తీసుకున్నారు.

# చేగుంటలో భార్య హత్య, నిందితుడి అరెస్ట్

2015 సంవత్సరంలో మృతురాలు వరలక్ష్మి, నిందితుడు ముఠా త్రిమూర్తులకు రెండో వివాహం జరిగింది. వివాహానంతరం నిందితుడు ఇల్లరికం వచ్చి చేగుంటలో నివాసం ఉంటూ వచ్చాడు. వీరికి దుర్గాప్రసాద్ (10) అనే కుమారుడు ఉన్నాడు. రెండు సంవత్సరాల క్రితం కుటుంబ పోషణ కోసం వరలక్ష్మి కాళ్ళకల్ ఐటిసి కంపెనీలో ఉద్యోగానికి వెళ్లడం ప్రారంభించింది. ఈ నేపథ్యంలో నిందితుడు ఎలాంటి పని చేయకుండా ఇంట్లోనే ఉంటూ భార్యను డబ్బుల కోసం వేధించేవాడు. తరచూ జరిగే గొడవలతో భార్యపై ద్వేషం పెంచుకున్న నిందితుడు ఆమెను హత్య చేయాలని నిర్ణయించుకున్నాడు. తేదీ 21.02.2026 అర్ధరాత్రి భార్య, కుమారుడు నిద్రిస్తున్న సమయంలో ఇంట్లో ఉన్న పరతో వరలక్ష్మి తలపై దాడి చేయగా ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. అనంతరం మృతురాలి వద్ద ఉన్న 39.55 గ్రాముల బంగారు పుస్తెలతాడు, రూ.5,000 నగదు, సెల్ ఫోన్ తీసుకుని అన్నవరం పారిపోయాడు. నమ్మదగిన సమాచారం మేరకు రామాయంపేట్ సీఐ వెంకట రాజా గౌడ్ నేతృత్వంలో ప్రత్యేక బృందం నిఘా ఏర్పాటు చేసి, 01.03.2026 ఉదయం చేగుంట బస్టాండ్ వద్ద నిందితుడిని అరెస్ట్ చేసింది. అతని వద్ద నుంచి బంగారు పుస్తెలతాడు, రెండు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకుని జ్యుడిషియల్ రిమాండ్‌కు తరలించారు. ఈ కేసును ఛేదించిన రామాయంపేట్ సీఐ వెంకట రాజా గౌడ్, తూప్రాన్ సీఐ రంగకృష్ణ, చేగుంట ఎస్ఐ చైతన్యకుమార్ రెడ్డి, ఎస్ఐ భిక్యా నాయక్, కానిస్టేబుళ్లు భాస్కర్, రాజశేఖర్, సాజిద్ అలీ, హోంగార్డ్ రవీందర్‌లను ఎస్పీ అభినందించారు.

# అంతర్ రాష్ట్ర రహదారి పూర్తి చేయండి

ఐజ జనంసాక్షి: అలంపూర్ తాలూకాఅయిజ మండలం మేడికొండ, పులికల్, గ్రామాల కు వెళ్లే రహదారి అస్తవ్యస్తంగా ఉండటంవల్ల, రాకపోకలకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత పది సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వాలు అంతరాష్ట్ర రహదారిని పట్టించుకోవడం లేదు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, ఈ రహదారి వెళుతుంది. ఇలా ప్రజలందరికీ ఉపయోగపడేఈ రోడ్డుని వేయకుండా అలాగే వదిలేశారు. తుంగభద్ర నది ప్రాంతం, వంతెన అటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంతో ప్రజలందరికీ సంబంధాలు ఉండటంతో, ప్రజలు నిరంతరం రాకపోకలు సాగిస్తుంటారు. ద్విచక్ర వాహనదారులు, ఈ రహదారి గుండా వెళ్లడంతో ప్రజలు చాలాసార్లు కింద పడి చేతులు కాళ్లు విరగట్టుకోవడం జరిగింది. అయిజ నుండి ఈ రహదారి నాగలదిన్నె, మంత్రాలయం, ఎమ్మిగనూరు,ఆదోని, బళ్ళారి,చాలా దగ్గరి ప్రయాణం కావడంతో ప్రజలు ఈ రోడ్డు మార్గం ద్వారా, ప్రయాణం సాగిస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం ఈ రోడ్డు మార్గాన్ని పట్టించుకోకపోవడం తో వాణిజ్య పరంగా, చాలా నష్టాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ప్రజలు తమ ఆవేదన వ్యక్తపరిచారు. ప్రభుత్వం ఈ ప్రాంత ప్రజా ప్రతినిధులు, ఎమ్మెల్యేలు, స్పందించి రహదారిని త్వరితగతిన పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు.



# మున్సిపల్ ఎన్నికల్లో తనపై గొడ్డలితో హత్యాయత్నం

## విలేకరుల సమావేశంలో మెదక్ మున్సిపల్ వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్ సంచలన ఆరోపణ

మెదక్, మార్చి 1 (జనం సాక్షి):
మున్సిపల్ ఎన్నికల్లో తనపై గొడ్డలితో హత్యాయత్నం జరిగిందని మెదక్ మున్సిపల్ వైస్ ఛైర్మన్ దొంతి నరేష్ గౌడ్ ఆరోపించారు. మెదక్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తనపై జరిగిన దాడి దృశ్యాలు వీడియోల్లో స్పష్టంగా ఉన్నాయని పేర్కొన్నారు. వందలాది మందితో దాడులు చేసేందుకు సిద్దిపేట నుంచి కుట్ర పన్నారని, ఈ దాడుల వెనుక పెద్ద స్కెచ్ ఉందని సంచలన వ్యాఖ్యలు చేశారు. వాస్తవాలు ప్రజల్లోకి వెళ్లడం లేదని, వాస్తవమేదో అవాస్తవమేదో ప్రజలకు చేరాల్సిన అవసరం ఉందని అన్నారు. అక్రమ అరెస్టులు దాడులు అంటున్నారని ఈరోజు జరుగుతున్న పరిణామాలన్ని ఓడిపోయిన వ్యక్తులు సింపతి పొందడానికే చేస్తున్న కుట్రలన్నారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో రాత్రి 15 వార్డు లో పదుల సంఖ్యలో మల్లికార్జున్ గౌడ్ తన అనుచరులను పెట్టుకొని మా మద్దతు దారులైన ఓ మహిళ ఇంటి ముందు చేరి భయభ్రాంతులకు గురి చేశారనే సమాచారాన్ని అందుకున్న ఎమ్మెల్యే ఆమెను పరామర్శించేందుకు రావడం జరిగిందని అన్నారు. ఎమ్మెల్యే అక్కడికి వచ్చింది డబ్బులు పంచేందుకు కాదని ఆయనకు డబ్బులు పంచాల్సిన అవసరం ఏముంటుందన్నారు. ప్రజా శ్రేయస్సు కోసం మీరు పని చేసినట్లయితే మీకు మరోసారి ప్రజలు పట్టం కట్టే వారిని మీరు మీ కుటుంబ సభ్యులు బంధువులను మాత్రమే ప్రోత్సహించుకున్నారని అన్నారు. మీ అంతల మీరే బయటికి వచ్చి హై డ్రామా చేస్తారని, లోపలికి వెళ్లి నవ్వుకుంటురని, దీంతో ఎవరి తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు. ఇప్పటి నుండి తమ పై ఎలాంటి అసత్య ఆరోపణలు చేసిన, దాడులకు తెగబడిన దాడులకు ప్రతి దాడులు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, కౌన్సిలర్లు గంట సంపత్, హరిత, మన్సూర్, శశాంక్, పట్టణ అధ్యక్షుడు గంగాధర్, నాయకులు రాగి అశోక్, మ్యాడమ్ బాలకృష్ణ, మేడి మధుసూదన్ రావు, లక్ష్మీనారాయణ, గోదా సాయి, తదితరులు పాల్గొన్నారు.



# ముగిసిన ఫైనల్ రేసింగ్ బగ్గిల పోటీలు

## మెకానికల్ బాజా సే ఇండియా - 2026




నర్సాపూర్, మార్చి 01 (నర్సాపూర్)
సమిపంలోని బీవీఆర్ఐటీ ఇంజనీరింగ్ కళాశాలలో నాలుగు రోజులుగా జరిగిన "ఈ బాజా సే ఇండియా 2026బగ్గీల పోటీలు" ఆదివారం విజయవంతంగా ముగిశాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యా అతిధిగా మెదక్ జిల్లా అడిషనల్ సూపరింటెండెంట్ అఫ్ పోలీస్ సి.ఎస్. మహేందర్ హాజరై ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాజా సే ఇండియా పోటీలలో పాల్గొంటున్న టీమ్స్ కి అభినందనలు తెలియచేశారు. విద్యార్థులు సంతోషముగా క్రేడా స్ఫూర్తి ప్రదర్శించాలని చెప్పారు. అనంతరం పోటీలను పచ్చ జెండా ఊపి ప్రారంభించార శ్రీ విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరీ ఆదిత్య విస్సం జాయింట్ సెక్రటరీ శ్రీ సాయి సుమంత్ పాల్గొన్ని. వారు మాట్లాడుతూ దక్షిణ భారతదేశంలో ఇటువంటి పోటీలు నిర్వహిండం ప్రథమమని అటువంటి పోటీలు 2024, 2025, 2026 వరుసగా మూడు సార్లు నిర్వహించబడిన ఘనత తమ ఇంజనీరింగ్ కాలేజీకి చెందుతుందని చెప్పారు. పోటీలలో పాల్గొంటున్న విద్యార్థులకు అల్ ది బెస్ట్ చెప్పటం జరిగింది.
బహుమతుల ప్రధాన కార్యక్రమంలో ఇంజనీరింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ సంజయ్ దూబె ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ కళాశాలలో జాతీయ స్థాయి పోటీలు బాజా పోటీలు నిర్వహించడం జరిగిందని మొదొవసారి మా శ్రీ విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ చెర్మన్ శ్రీ కె వి విష్ణురాజు గారి దూరదృష్టి కోర్ ఇంజనీరింగ్ యొక్క ప్రాధాన్యతను తెలిపేందుకు ఉద్యోగ అవకాశాలు విద్యార్థులకు పుష్కలంగా వచ్చేందుకు నిరంతరం పరితపిస్తారని వారి ఆలోచన రూపమే నేటి ఈ భారీ ఖర్చుతో కూడిన పోటీలు నిర్వహిస్తున్నామని తెలియపరిచారు.
ఈ కార్యక్రమానికి అతిధిగా మహేష్ బాబు, మేనేజింగ్ డైరెక్టర్, ఒలెక్ట్రా , పాల్గొన్నారు,..డాక్టర్ జి నాగరాజన్, ప్రెసిడెంట్ సే ఇండియా, షుహే కోయెన్, బి 2 బి అమ్మకాలు మరియు మార్కెటింగ్ సలహాదారుడు హెచ్ఐపిపి, మరియు విశిష్ట అతిధిగా శ్రవణ్ కుమార్, టెరిటరీ మేనేజర్ రిటైల్, భారత్ పెట్రోలియం పాల్గొన్ని వారు మాట్లాడుతూ అన్ని టీమ్స్ కు అభినందనలు చెప్పారు ఈ పోటీలకు పైన చెప్పిన వారి సహాయం, తోడ్పాటు మరువలేమని వారి సహాయంతో ఈ కార్యక్రమాన్ని చాల చక్కగా నిర్వహించామని ముఖ్యంగా బి వి రాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడానికి చాలా అద్భుతమైన సహాయం తోడ్పాటు అందించిందని బాలరాజ్ సుబ్రమణియన్, బాజా సే ఇండియా చైర్మన్ ఆర్గనైజింగ్ కమిటీ, డాక్టర్ కె.సి.వోరా, బాజా సే ఇండియా సలహాదారు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియపరిచారు.
ఎం బాజా సే ఇండియా కన్వీనర్ అలీ సయ్యద్, జాయింట్ కన్వీనర్ డాక్టర్ వేముల మురళికృష్ణ, ప్రొఫెసర్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా 11 రాష్టాల నుండి 1500 వందల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారని తెలియపరిచారు. మొత్తం 51 బగ్గీలు రెజిస్ట్రర్ చేసుకోగా చివరి పోటీ సమయానికి 32 బగ్గీలు మాత్రమే అర్హత సాధించాయని తెలియపరిచారు. మహారాష్ట్ర నుండి 13 టీమ్స్, తమిళనాడు నుండి 9 టీమ్స్, ఆంధ్రప్రదేశ్ నుండి 4 టీమ్స్, కర్ణాటక నుండి 4 టీమ్స్, కేరళ నుండి 4 టీమ్స్, తెలంగాణ నుండి 4 టీమ్స్, ఝార్ఖండ్ నుండి 2 టీమ్స్, మధ్యప్రదేశ్ నుండి 2 టీమ్స్, ఢిల్లీ, హరియాణా, పంజాబ్ నుండి ఒక్కొక్క టీమ్స్ పాల్గొన్నాయని తెలియపరిచారు.
ఈ ఉత్కంఠ పోటీలలో విజేతలు:
01. మొదటి బహుమతి : డాక్టర్ విశ్వనాథ్ కరద్ ఎమ్ టి ఐ వరల్డ్ పీస్ యూనివర్శిటీ, పూణె, బహుమతి నగదు రూ.150000/-, 02. రెండవ బహుమతి: కె ఎల్ఇ సాంకేతిక విశ్వవిద్యాలయం, కర్ణాటక, బహుమతి నగదు రూ.100000/-
03. మూడవ బహుమతి: డివై పాటిల్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ, కొల్హాపూర్, , బహుమతి నగదు రూ.75000/-
04. వాహన స్థిరత్వానికి రెండవ బహుమతి ఆంధ్రప్రదేశ్‌లోని భీమవరం శ్రీ విష్ణు ఇంజనీరింగ్ ఫర్ ఉమెన్‌కు దక్కింది. బహుమతి నగదు రూ.20,000/
05. వాహన తయారీ ఎక్సలెన్స్ అవార్డు మొదటి బహుమతి ఆంధ్రప్రదేశ్‌లోని భీమవరంలోని శ్రీ విష్ణు ఇంజనీరింగ్ ఫర్ ఉమెన్‌కు దక్కింది. బహుమతి నగదు రూ.40,000/
06. వెహికల్ కంప్యూటర్ ఎయిడెడ్ ఇంజనీరింగ్ అవార్డు మొదటి బహుమతి ఆంధ్రప్రదేశ్‌లోని భీమవరం శ్రీ విష్ణు ఇంజనీరింగ్ ఫర్ ఉమెన్‌కు దక్కింది. బహుమతి నగదు రూ.30,000, బివి రాజు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నుండి డాక్టర్ ముత్తు లాగు బాజా సే ఇండియా 2026 ద్రోణాచార్య అవార్డు గ్రహీతగా ఎంపికయ్యారు.
మనోనీత్ సింగ్ , అడ్వైసర్ అఫ్ విష్ణు మోటార్ స్పోర్ట్స్, శ్రీ విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ డ్ స్టాటిక్ అండ్ డైనమిక్ ఈవెంట్ కోఆర్డినేటర్స్ డాక్టర్ కె రాయుడు, డాక్టర్ సి హెచ్.మధుబాబు, డాక్టర్ డివి రాజు మెకానికల్ ప్రొఫెసర్ అఫ్ ది ఈవెంట్ ఆర్గనైజర్, డాక్టర్ వరుణ్ హెడ్ మెకానికల్ ఇంజనీరింగ్ అఫ్ బివిఆర్ఐటి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బివి రాజు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రిన్సిపల్ డాక్టర్ సంజయ్ దూబే, డైరెక్టర్ డాక్టర్ లక్ష్మి ప్రసాద్, బాలాజ్ సుబ్రమణ్యం, చైర్మన్, ఆర్గనైజింగ్ కమిటీ, డాక్టర్ కె.సి.వోరా, మేనేజర్, బి బాపిరాజు టిఎల్ఎన్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# లక్ష్మీనృసింహు డికి భక్తుల నీరంజనాలు

శివ్వంపేట మార్చి 1 జనంసాక్షి : జిల్లాలోనే పవిత్ర పుణ్యక్షేత్రంగా వీరాజిల్లుతున్న సికింద్లాపూర్ గ్రామ శివారు లోని స్వయంభూ లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు సంక్రాంతి నుంచి ఉగాది వరకు ప్రతి ఆదివారం నిర్వహించడం పురాతన కాలం నుంచి అనవాయితీగా వస్తోంది. ఈ జాతర ఉత్సవాల్లో 7 వ వారంమైన ఈ ఆదివారం భక్తులతో సికింద్లాపూర్ లక్ష్మీనృసింహుడీ క్షేత్రం, అలాగే ఆలయ పరిసరాలు భక్తజన సంద్రంగా మారాయి. జిల్లా లోని వివిధ ప్రాంతాలతో పాటు, జంట నగరాల నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులు మొదటగా ఆలయ ఎదురుగా ఉన్న కోనేరులో పుణ్య స్నానాలు ఆచరించి, కింది దేవాలయంలో స్వామి వారిని అదేవిధంగా కొండా పై ఉన్న ఆలయానికి భక్తులు నడక మార్గం ద్వారా చేరుకొని అక్కడ స్వామి వారిని దర్శించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు చేపట్టారు. భక్తుల రాకను దృష్టిలో పెట్టుకొని దేవస్థానం వారి ఆధ్వర్యంలో ఆలయ ఈవో శశిధర్, ఆలయ ప్రధాన అర్చకులు ధనంజయ శర్మలు భక్తుల దర్శనార్థం ప్రత్యేక క్యూ లైన్ ఏర్పాటు చేసి స్వామివారిని దర్శించుకునేలా ఏర్పాట్లు చేశారు. కొందరు భక్తులు స్వామి వారికీ తల నీలాలు సమర్పించి, ఓడిబియ్యం పోశారు. మరీ కొందరూ భక్తులు ఆలయ పరిసరాలల్లో వంట వార్పు చేపట్టి సామూహిక సహపంక్తి భోజనాలు చేశారు. దంపతులు సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలను పెద్ద సంఖ్యలో ఆచరించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు విద్యాకర్ చారి సిబ్బంది నరసింహారెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

# ఐజలో అమర వీరులకు ఘన నివాళులు : ఎంఆర్‌పిఎస్



ఆలంపూర్ మార్చి1(జనం సాక్షి) జోగులాంబ గద్వాల జిల్లా, ఐజ మున్సిపాలిటీ కేంద్రంలో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర మాదిగ అమరవీరులకు ఎంఆర్పిఎస్ ఆధ్వర్యంలో అమరుల చిత్రపటానికి పూలమాలతో ఘన నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ గారి నాయకత్వంలో ఎమ్మార్పీఎస్ ఉద్యమం ఎస్సీలో ఏబిసిడి వర్గీకరణ కొరకు 1994 జులై 7న ప్రారంభమై ఉద్యమం రెండు తెలుగు రాష్ట్రాలలో ఏబిసిడి వర్గీకరణ పోరాటంలో భాగంగా పోరాడుతూనే పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ అనేక రాష్ట్రాలలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితికి ఉద్యమాన్ని ప్రారంభించి జాతీయ నాయకుడిగా ఎదిగాడు. తెలుగు రాష్ట్రాలలో ఎమ్మార్పీఎస్ పోరాటం ద్వారా ఆరోగ్యశ్రీ, వృద్ధులు వికలాంగుల పెన్షన్ పెంపు కొరకు, రేషన్ బియ్యం పెంపు కొరకు, ఆయన శ్రమించారు.

ఈ రాష్ట్రంలో, దేశంలో వెనుకబడిన వర్గాలపై, అగ్రవర్ణ బాధితుల కొరకు బాధితుల పక్షాన నిలబడి అలుపెరుగని పోరాటం చేసి బాధితులకు న్యాయం చేసిన పోరాటం. అలాంటి పోరాటంలో భాగంగా ఎస్సీ లో ఏబిసిడి వర్గీకరణలో వారి ప్రాణాలను సహితం లెక్కచేయకుండా ఉద్యమంలో ప్రాణాలు వదిలిన వారిని స్మరించుకోవడం మన కర్తవ్యం. అలాగే వారి ఆదర్శాలను ఇప్పుడున్న యువకులు ఆదర్శంగా తీసుకోవాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐజ మండల ఎమ్మార్పీఎస్ నాయకులు, ప్రజాసంఘాల నాయకులు, ఐజ అఖిలపక్ష కమిటీ నాయకులు పట్టణ ప్రముఖులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## చిన్నారుల ఆశీర్వదించిన నాయకులు

వీపనగండ్ల మార్చి 2 (జనం సాక్షి) వీపనగండ్ల గ్రామానికి చెందిన కానమోని నాగరాజు దంపతుల ఆహ్వానం మేరకు వారి కుమార్తె పుట్టుపట్టు చీర కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో వీపనగండ్ల గ్రామ ఇందిరమ్మ ఇళ్ల కమిటీ చైర్మన్ ఎస్.రవీందర్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నక్క విష్ణు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముదిగొండ గోపి, కావలి మహేష్, మండల రైతు కిసాన్ సెల్ అధ్యక్షుడు వెంకటరెడ్డి, సంగం వెంకటయ్య, బిజెపి నాయకుడు ఆవుల నారాయణ, రవి తదితరులు పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు.

## షుగర్ వ్యాధిపై జాగ్రత్తలు సుధారాణి

గద్వాల టౌన్ మార్చి1 జనంసాక్షి : నేషనల్ సైన్స్ డే సందర్భంగా తెలంగాణ ప్రభుత్వంచే శనివారం యూవివర్శిటీ ఆధ్వర్యంలో సెమినార్ లో షుగర్ వ్యాధి పై డాక్టర్ సుధారాణి ప్రసంగించారు.యాక్తాపూర్ గ్రామానికి చెందిన డాక్టర్ సుధారాణి గవర్నమెంట్ ఆధ్వర్యంలో జరిగిన సైన్స్ డే సందర్భంగా షుగర్ వ్యాధి ద్వారా మానవ శరీరంలో కలిగే దుష్ప్రభావాలు తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి ప్రసంగించారు. షుగర్ వ్యాధి తగ్గించడానికి ఉపయోగించే ఔషధాల వల్ల కలిగే దుష్ప్రభావాలు, షుగర్ వ్యాధిని తగ్గించడానికి తెలంగాణ ప్రాంతంలో దొరికే ఔషధ మొక్కలు వాటి ఫలితాల గురించి ఈ సెమినార్ లో చర్చించారు. డాక్టర్ సుధారాణి మనోపాడ్ గురుకుల జూనియర్ కాలేజీలో తాత్కాలిక అధ్యాపకురాలిగా ప్రస్తుతం పనిచేస్తున్నారు.ఈ సందర్భంగా డాక్టర్ సుధారాణి ని యక్తాపూర్ గ్రామ ప్రజలు అభినందించారు.





# జడ్చర్ల పట్టణాన్ని పరిశు భ్రంగా తీర్చిదిద్దాలి

### అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్

జడ్చర్ల, మార్చి 1 (జనంసాక్షి): పట్టణాన్ని క్లీన్ అండ్ గ్రీన్ సిటీగా మార్చేందుకు మున్సిపల్ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ ఆదేశించారు. ఆదివారం ఉదయం ఆయన జడ్చర్ల పట్టణంలో ఆకస్మికంగా పర్యటించి, పారిశుధ్య పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా వీధుల వెంబడి ఉన్న డ్రైనేజీలను, చెత్త సేకరణ విధానాన్ని నిశితంగా గమనించారు. పట్టణంలోని ప్రధాన రహదారులతో పాటు అంతర్గత వీధుల్లో ఎక్కడా చెత్త కుప్పలు కనిపించకుండా చూడాలని అధికారులకు స్పష్టం చేశారు. ముఖ్యంగా డ్రైనేజీల్లో పూడిక పేరుకుపోకుండా, మురుగునీరు సాఫీగా వెళ్లేలా క్రమబద్ధంగా క్లీనింగ్ పనులు చేపట్టాలన్నారు. పారిశుధ్యం లోపిస్తే వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని పారిశుధ్య కార్మికులు, అధికారులు నిరంతరం సమన్వయంతో పనిచేయాలని, పట్టణ పరిశుభ్రత విషయంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.



# రాజకీయ లబ్ధి కోసం ఎంపీపై విమర్శలు సరికాదు

### పసిపాప మరణాన్ని రాజకీయం కోసం వాడుకుంటున్న ప్రతిపక్షాలు

### తీవ్రంగా ఖండించిన జిల్లా సేవాదళ్ ఉపాధ్యక్షులు కొయ్యల పుల్లయ్య



వెల్దండ మార్చి 01 (జనంసాక్షి) : నాగర్ కర్నూలు జిల్లా కుమ్మెర ఘటనలో పసిపాప మృతికి కారణాలు తెలుసుకోవడానికి ఎంపీ డాక్టర్ మల్లు రవి ఆధ్వర్యంలో నిజనిర్ధారణ కమిటీ వేయడం జరిగింది. దీంతో వెల్దండ మండల బీఆర్ఎస్ నాయకులు నిజాలు తెలుసుకోకుండా శనివారం ఎంపీపై మతిభ్రమించిందనే వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన పుల్లయ్య ఆదివారం మండలంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. వాస్తవాలను తెలుసుకోకుండా పసిపాప మరణాన్ని బీఆర్ఎస్ పార్టీ నాయకులు రాజకీయ మైలేజ్ కోసం వాడుకోవడం దుర్మార్గం అన్నారు. రాష్ట్రంలోని అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయి, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో ఓడిపోయి, ఇటీవల జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల్లో ఘోరపరాభావం ఎదుర్కొని ఓటమిని తట్టుకోలేక, కల్వకుర్తిలో బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ఎవరో మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, గోలి శ్రీనివాస్ రెడ్డి, ఉప్పల వెంకటేష్, జూపల్లి భాస్కరరావు వీరందరిలో నియోజకవర్గ ఇన్చార్జి ఎవరో తెలుసుకోలేక తికమకకు గురై మతిభ్రమించి బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతున్నారని పుల్లయ్య తీవ్రంగా విమర్శించారు.

## నేడు వార్డు సభ్యులకు శిక్షణా కార్యక్రమం

### - ఎంపీడీవో శ్రీనివాస్



వీపనగండ్ల, మార్చి 01 (జనం సాక్షి) : ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో గెలుపొందిన వార్డు సభ్యులకు మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వార్డు సభ్యులకు మండల కేంద్రంలోని రైతు వేదికలో శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం వార్డు సభ్యుల పాత్ర తెలియజేస్తూ, గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు అవుతూ అభివృద్ధిలో తమ పాత్ర ఏ విధంగా ఉండాలి అనే అంశంలో శిక్షణ కార్యక్రమం ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమానికి మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీల వార్డు సభ్యులు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

# ఎస్సీ ఎస్టీ కౌన్సిలర్లకు ఘన సన్మానం

నారాయణ పేట, మార్చి 1 (జనం సాక్షి): నారాయణపేట జిల్లా కేంద్రం అంబేద్కర్ భవన్‌లో మున్సిపాలిటీకి నూతనంగా ఎన్నికైన ఎస్సీ ఎస్టీ కౌన్సిలర్లను అంబేద్కర్ జాతర కమిటీ ఆధ్వర్యంలో సన్మానించారు. 9 వవార్డు కౌన్సిలర్ యు మహేష్, 5వ వార్డు కౌన్సిలర్ రాఘవేంద్ర, పదవ వార్డు కౌన్సిలర్ జయశ్రీ లను అంబేద్కర్ జిల్లా జాతర కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భం గా జిల్లా జాతర కమిటీ సభ్యులు ఈశ్వరమ్మ టి మాధవ్, తదితరులు మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లు ఆయా వార్డుల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాల కోసం కృషి చేయాలని జాతర కమిటీ తరపున సూచించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు మాట్లాడుతూ మమ్మల్ని సన్మానించిన జిల్లా జాతర కమిటీ కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. మా వంతు ఏ అవసరమొచ్చిన సంఘా నికి అందుబాటులో ఉంటామ ని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆజమ్మ, నాగమ్మ, హన్మంతు,గోపి పాండు, టి.హన్మంత్, అరుణ్, వెంకటేష్,నరసింహ,శివ,బాబు,తదితరులు పాల్గొన్నారు.





## ఆదర్శనీయుడు 12వ వార్డు సభ్యుడు యాదగిరి

కొల్చారం, మార్చి 1 (జనం సాక్షి):
తనను ప్రజాప్రతినిధిగా ఎన్నుకున్న ప్రజల రుణం తీర్చుకునేందుకు కంకణ బద్ధుడై పనిచేసి... మిగతా ప్రజా ప్రతినిధులకు ఆదర్శంగా నిలిచాడు గడ్డం యాదగిరి. మెదక్ జిల్లా మండల కేంద్రమైన కొల్చారం గ్రామ పంచాయతీ 12వ వార్డు మెంబర్ గడ్డం యాదగిరి తన సొంత డబ్బులతో ఎల్ఈడి బల్బులను 11, 12 వార్డుల్లో వీధిలైట్లను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గడ్డం యాదగిరి మాట్లాడుతూ వార్డు అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని... డ్రైనేజీ నీటి సమస్య దోమల బెడద లేకుండా స్ప్రే చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు యాదగిరి, రాజు గారి కృష్ణ, వల్లే దుర్గయ్య, వెంకన్న గారి శేఖర్, వెంకన్న గారి కరుణాకర్, పోతగాళ్ల అనిల్, వెంకన్న గారి నర్సింలు, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## బొమ్మ రెడ్డి గూడెం గ్రామాన్ని సందర్శించిన ఇన్కమ్ ట్యాక్స్ జాయింట్ కమిషనర్



**చౌటకూర్ :** మండలం బొమ్మరెడ్డి గూడెం గ్రామానికి ఆదివారం నాడు ఇన్కమ్ ట్యాక్స్ జాయింట్ కమీషనర్ డాక్టర్ సుధాకర్ నాయక్ సందర్శించి గ్రామంలో సమస్యలను తెలుసుకుంటూ వారి ఆధ్వర్యంలో గ్రామంలో పల్లె ప్రకృతి వనంలో శ్రమదాన కార్యక్రమాన్ని నిర్వహించారు గిరిజన ఆశ్రమ బాలుర పాఠశాల సందర్శించి విద్యార్థులతో మాట్లాడి వారితో కలిసి టిఫిన్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ప్రజలందరూ ఐక్యమత్యంతో ఉండి కలిసి మెలిసి ప్రతి ఆదివారం శ్రమదానం నిర్వహించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ సంఘం అధ్యక్షులు గ్రామ సర్పంచ్ జైపాల్ నాయక్, వార్డు సభ్యులు గోపాల్, శంకర్ నాయక్, రవీందర్ నాయక్, బ్రహ్మానంద రెడ్డి, గోపాల్ రెడ్డి, గణపతి నాయక్, కిట్టు, సర్వన్, నందులాల్, సురేష్,శ్రీనివాస్, ఆంజనేయులు, నర్సింహా, రాజు, నరేందర్, ఆనంద్, సంతోష్, విజయ్, సంగ్య, లోకేష్, బాల, సుభాష్, అవినాష్, విగ్య, హీరసింగ్‌లు పాల్గొన్నారు.

## సీఎం కృతజ్ఞత సభకు తరలిన తెలంగాణ ఉద్యమకారులు

చేర్యాల (జనంసాక్షి) మార్చి 01 : తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు కరీంనగర్‌లో తలపెట్టిన సీఎం రేవంత్ రెడ్డి కృతజ్ఞత సభకు చేర్యాల, జనగామ నియోజకవర్గ ప్రాంత ఉద్యమకారులు ఆదివారం వాహనాల్లో తరలి వెళ్లారు. తరలి వెళ్ళిన వారిలో చేర్యాల మండల ఉద్యమకారుల ఫోరం నాయకులు అందే అశోక్, అంబటి అంజయ్య గౌడ్, బండోజు భాస్కర్, ఆడెపు వెంకయ్య, ఎండి. జహురద్దీన్, దూడం అంజయ్య, చంద్రయ్య, ఇన్నారెడ్డి, రామకృష్ణ, జనగామ నాయకులు బాలకృష్ణ, శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.



# లోక కళ్యాణార్థం శ్రీ సిద్ధి వినాయకునికి సహస్రాభిషేకం

న్యాల్ కల్, మార్చ్ 01, (జనం సాక్షి) : దేశ సౌభాగ్యం, లోక కళ్యాణార్థం, వరుణుడి కృపతో సమృద్ధిగా పాడి పంటలతో రైతాంగం విరసిల్లాలని, ప్రజలు అష్టారోగ్యాలు, సుఖ సంతోషాలతో జీవనం సాగించాలని కోరుతూ.. హైదరాబాద్ కు చెందిన 50 గురు గణపతి ఉవాసకులు ప్రత్యేకాభిషేకాలు నిర్వహించారు. ఆదివారం రాష్ట్రంలోనే రెండవ కాణిపాక క్షేత్రంగా విరాజిల్లుతున్న న్యాల్ కల్ మండలంలోని రేజింతల్ స్వయంభూ శ్రీ సిద్ధి వినాయకున్ని దర్శించుకుని119వ గణపతి అథర్వ శీర్ష సహస్ర అభిషేకాన్ని చేపట్టారు. సహస్ర వత్తనాథ్ (1000 సార్లు అభిషేకాలు) ను భయపడితే భక్తుల కోరిన కోరికలు తీరుస్తాయని ఆశిస్తూ భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం శ్రీ సిద్ధి వినాయకుని



దర్శించుకున్నారు. కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ సభ్యులు చంద్రశేఖర్, మంగేష్, పవన్, మోహన్ జోషి, ఆంజనేయ ప్రసాద్, సత్యనారాయణ, రాజనర్సింహులు, హేమ పాల్గొన్నారు.

## ధర్మం వైపు నడవండి..

- సిద్దేశ్వరానందగిరి పిలుపు
- మహాబత్‌పూర్‌కు చేరిన రథయాత్ర
- అడుగడుగున నీరాజనాలు





రాయికోడ్ మార్చి1, (జనం సాక్షి)
ప్రతి మనిషి జీవితం సార్ధకమవ్వాలంటే ధర్మం వైపు అడుగులు వేయాలని బర్దిపూర్ ఆశ్రమ పీఠాధిపతి మహామండలేశ్వర్ డాక్టర్ మహంత్ సిద్దేశ్వరానంద గిరి మహారాజ్ పిలుపునిచ్చారు. శ్రీ దత్తగిరి మహారాజ్ వారి 47వ వార్షిక అమరతిథి సందర్భంగా నిర్వహిస్తున్న 37వ పాదయాత్ర-- పల్లకి సేవ ఆదివారం లింగంపల్లి నుంచి ఉదయం బయలుదేరి ఉసిరికేపల్లి, రాయపల్లి, సిరూర్ గ్రామాల మీదుగా రాత్రికి మహాబత్‌పూర్‌కు చేరుకుంది. గ్రామస్తులు పాదయాత్ర బృందానికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ధర్మసభలో స్వామీజీ మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ ధర్మమార్గంలో నడిచినప్పుడే అది మనల్ని కాపాడుతుందని, అందుకే శాస్త్రాల్లో "ధర్మో రక్షతి రక్షితః" అని పేర్కొన్నారని తెలిపారు. వ్యక్తిగత స్వార్ధాలను విడిచిపెట్టి సమాజ హితం కోసం జీవించినప్పుడే జీవితం పరమార్థం పొందుతుందని అన్నారు. సనాతన సంప్రదాయాలు, సంస్కృతి పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, యువత ధర్మం, నీతి, నిబద్ధతలతో ముందుకు సాగాలని సూచించారు. వెంకట్రావు పాటిల్, రాజేందర్ రావు, ఎం దొండి రావు, దత్తాత్రేయ రెడ్డి, శైలేందర్ రావు, ఉదయ శంకర్ రావు, వివిధ గ్రామాలకు చెందిన భక్తులు భారీ సంఖ్యలో హాజరయ్యారు.

## నక్షా ప్రకారమే రోడ్డు నిర్మించండి

శివ్వంపేట మార్చి 1 జనంసాక్షి :
శివ్వంపేట మండలం సికింద్లాపూర్ గ్రామ శివారులోని సర్వే నంబర్ 25లో ప్రైవేట్ సర్వే చేసి పాతిన కడీలను రైతులు విజయ, రాంనాథ్ రెడ్డిలు ఆదివారం పరిశీలించారు. శివ్వంపేట మండలం సికింద్లాపూర్ గ్రామానికి చెందిన దొంతి రెడ్డి నరసింహారెడ్డికీ విజయ, శశిరేఖ, కుమారుడు ప్రభాకర్ రెడ్డి, స్వరూప, సభిత సంతానం కాగా, మా తండ్రి నరసింహారెడ్డి ఆస్తులు పంచుకున్న ఏ ఒక్కరు కూడా ఆయన బాగోగులు చూసిన పాపను పోలేదని, గత నాలుగు సంవత్సరాల నుంచి ఆయన జీవణం, వైద్య ఖర్చులు మొత్తం తానే భరిస్తున్నానని బందే విజయ తెలిపారు. తండ్రి దొంతి రెడ్డి నరసింహారెడ్డి పేరు మొదట ఫిబ్రవరి 26 న స్వర్గీయ అని పొరపాటునా ప్రచురితమైనదని, ఆయన జీవించే ఉన్నారని, కావల్సు కొని కొందరు దీనిపై వివాదం చేస్తున్నారని ఆమె మండిపడ్డారు. అలాగే గ్రామ శివారులోని సర్వేనెంబర్ 22, 23, 24, 25, 26



లలో నుండి బంగారమ్మ వరకు నక్షబాట రోడ్డు ఉండగా మమ్మల్ని పూర్తిగా అన్యాయం చేయాలనీ మాస్వంత భూమిలోనే మొత్తం రోడ్డు నిర్మించడం దుర్మార్గమన్నారు. సర్వేనెంబర్ 25లో నా వంతు వాటాగా 8 ఎకరాల 22 గంటల భూమి వచ్చిందని, అలాగే సర్వే నంబర్ 283లో ఎకరం 20 గుంటల భూమి నా వంతు వాటాకు రాగా, అట్టి భూమిని సభిత అక్రమంగా ఆక్రమించిదని విజయ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ భూ వివాదంపై రెవెన్యూ అధికారులు జోక్యం చేసుకొని నాకు న్యాయం చేయాలని బందే విజయ రామ్నాథ్ రెడ్డి దంపతులు విజ్ఞప్తి చేశారు.



## మహిళా సంఘాల భవనాలకు ప్రభుత్వం ప్రాధాన్యం

**టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి**

సదాశివపేట మార్చ్ (జనం సాక్షి)
మహిళా సంఘాల భవనాలకు ప్రభుత్వం ప్రాధాన్యం కల్పిస్తుందని తెలంగాణ రాష్ట్ర పరిశ్రమల మౌలికల సదుపాయాల సంస్థ చైర్మన్ నిర్మాల జగ్గారెడ్డి అన్నారు. ఆదివారం సదాశివపేట మండలం మాచిరెడ్డిపల్లి గ్రామంలో 10 లక్షల రూపాయల నిధులతో నిర్మించునున్న మహిళ సమైక్య భవన నిర్మాణ పనులకు శంకుస్థాపనతో పాటు,గ్రామంలో సీసీ రోడ్డు,స్కూల్ ప్రహరి గోడ నిర్మాణం, ఉచిత మినరల్ వాటర్ ఫిల్టర్ ను టిజిఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు ఆత్మ గౌరవంగా ఉండాలని మహిళా సంఘాల భవనాలకు ప్రభుత్వం కల్పించి ందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల్లో అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు చేసిందని, మహిళలకు ఉచిత బస్, రేషన్ కార్డులు, సన్న బియ్యం, ఇందిరమ్మ ఇండ్లు, 200 యూనిట్ల ఉచిత కరెంట్ వంటి పథకాలను అమలు చేసి ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిందన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యమని, కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట వేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిడిసి చైర్మన్ గడిల రామ్ రెడ్డి, మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు ఒగ్గు శ్రీనివాస్ , గ్రామ సర్పంచ్ పట్లోళ్ల మల్లేశం, ఉప సర్పంచ్, వార్డు మెంబర్లు, ఆయా గ్రామ సర్పంచులు, పిఎసిఎస్ మాజీ చైర్మన్ రత్నాకర్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# హిర ఫౌండేషన్ కరీంనగర్ ఆధ్వర్యంలో రేకుర్తిలో పేదలకు వంట సరుకులు పంపిణీ

## హిర ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ ముఫ్తి ఘియాస్ మొహియుద్దీన్ పిలుపు

**కరీంనగర్, మార్చి 01 (జనంసాక్షి) :** పవిత్ర రంజాన్ మాసంలో ముస్లింలందరూ విధిగా ఉపవాస దీక్షలు పాటించాలని ఉపవాస దీక్షలు పాటించేందుకు ఆరోగ్యం సహకరించినప్పటికీ ఉపవాస దీక్షలు పాటించకుంటే అల్లాహ్ యొక్క ఆగ్రహానికి గురవుతారని హిర ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ ముఫ్తి ఘియాస్ మొహియుద్దీన్ ముస్లిం సమాజానికి పిలుపు నిచ్చారు. ఆదివారం నగరంలోని 19, 20, 21 డివిజన్ల పరిధిలోని రేకుర్తి సాలెహ్ నగర్, శేఖాబి కాలోని, సాలంపురా, షేఖాన్ నగర్ ప్రాంతాల్లో హి ర ఫౌండేషన్ చైర్మన్ షేఖ్ అబూబకర్ ఖాలీద్ తో కలిసి ముఫ్తి ఘియాస్ మొహియుద్దీన్ పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా పేదలకు రంజాన్ కిట్లను వంట సామాగ్రిని పంపిణీ చేశారు. ఈసందర్భంగా ముఫ్తి ఘియాస్ మొహియుద్దీన్ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 1500పేద కుటుంబాలకు రంజాన్ కిట్లను అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం మాదిరిగా ఇప్పుడు కూడా ఈబృహత్తర కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. గత 16సంవత్సరాలుగా కరీం నగర్ ఉమ్మడి జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లో ముస్లింలను చేరదీసి హిర ఫౌండేషన్ కరీంనగర్ ద్వారా ఇస్లామిక్ ఆధ్యాత్మిక సేవలను నిరంతరాయంగా అందిస్తున్నట్లు పేర్కొన్నారు. హిర ఫౌండేషన్ ద్వారా పవిత్ర రంజాన్ మాసంలో గ్రామీణ ప్రాంతాల్లోని పేదలకు ఉపవాస దీక్షల వెసులుబాటు




కల్పించేందుకు బియ్యం వంట సామాగ్రి దుస్తులు సైతం పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. దాతల సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు హిర ఫౌండేషన్ కరీంనగర్ కు పెద్ద ఎత్తున ఇతోధికంగా విరాళాలు అందించి ఆర్థిక తోడ్పాటుకు సహాయ సహకారాలు అందించగలరని విజ్ఞప్తి చేశారు. మరిన్ని వివరాలకు 9346355306 ఫోన్ నెంబర్ ను సంప్రదించాలని కోరారు. ఈకార్యక్రమంలో హాఫిజ్ షేఖ్ అహ్మద్ హిష్జి, హాఫిజ్ ఫరీదొద్దీన్, పీఆర్వో మహమ్మద్ రఫీ, అబ్దుల్ రాఫె, ముఫ్తి ఇంతియాజ్ అసాది, హాఫిజ్ ఫజల్, షాహిద్, హాఫిజ్ అబ్దుల్ హమీద్ తదితరులు పాల్గొన్నారు.














# వరాహి డయాగ్నొస్టిక్ సెంటర్ ప్రారంభించిన సర్పంచ్

**వెల్దండ మార్చి 01 (జనంసాక్షి) :** వెల్దండ మండల కేంద్రంలో రాత్లావత్ గణేష్ ఏర్పాటుచేసిన ఓం వారాహి డయాగ్నొస్టిక్ సెంటర్ ను వెల్దండ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రజల ఆరోగ్యం మెరుగుపరచడం కోసం ఈ డయాగ్నొస్టిక్ సెంటర్ ఉపయోగపడుతుందని, ఆధునిక వైద్య పరికరాలు నిపుణుల సేవల ద్వారా ప్రజలకు అత్యుత్తమ వైద్య సేవలు అందించాలని ఆకాంక్షించారు. అనంతరం సర్పంచును శాలువాతో ఘనంగా సన్మానించారు.గ్రామీణ ప్రాంతాల్లోనూ అత్యుత్తమ వైద్య సేవలు అందించాలని లక్ష్యంతో ఏర్పాటు చేశామని నిర్వాహకులు గణేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ముదిగొండ రమేష్, ముదిరాజ్ యూత్ అధ్యక్షులు బొక్కల శ్రీను, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మట్ట భరత్ గౌడ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా ముక్కోటిమైసమ్మ జాతర



**మహమ్మదాబాద్ మార్చి 1 (జనంసాక్షి) :** మండల పరిధిలో నంచర్ల గ్రామంలోని ఆదివారం నాడు  ముక్కోటి మైసమ్మ జాతరను గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు.గాధిర్యాల్ చౌదర్పల్లి, రుసుంపల్లి, మంగంపేట్, ఆయా గ్రామస్తులు అమ్మవారి జాతరకు భారీగా తరలివచ్చి అమ్మవారికి బోనాలతో కోడిపుంజులతో మొక్కులు  తీర్చుకున్నారు. కార్యక్రమంలో వివిధ గ్రామస్తులు భక్తులు నాయకులు పాల్గొన్నారు.ద

# హైదరాబాద్ నగరంలో అంబలి పంపిణీ





**హైదరాబాద్ (జనంసాక్షి) :** హైదరాబాద్ మహానగరంలో వాహనంలో సంచరిస్తూ బాటసారులు, వాహనదారులు, కూలీలు, నిరాశ్రయులకు పోషకాహారంతో కూడిన అంబలి పంపిణీ కార్యక్రమాన్ని స్కై ఫౌండేషన్ విజయవంతంగా నిర్వహించింది. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ డాక్టర్. వై. సంజీవ కుమార్, వైస్ ప్రెసిడెంట్ ఓ.పావని పాల్గొన్నారు.

# స్నేహమేరా జీవితం స్నేహమేరా శాశ్వతం

## మరోసారి నిరూపించబడ్డ స్నేహం

**మల్దకల్ మార్చి 1 (జనంసాక్షి)** అనుకోని ప్రమాదం వల్ల పాము కాటుకు గురి అయ్యి హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న మిత్రునికి మేమున్నామంటూ భరోసా ఇచ్చిన మన స్నేహ బృందం. ఆదివారం మల్దకల్ మండలం కుర్తి రావులచెరువు గ్రామానికి చెందిన మన మిత్రుడు కే ప్రభాకర్ రెడ్డి పాముకాటుకు గురి అయ్యి చికిత్స పొందుతున్న తరుణంలో వారి ఆరోగ్యం కుదుటపడాలని, మళ్లీ ఎప్పటి లాగా సంతోషంగా ఉండాలని మన స్నేహితుల అందరి సహకారంతో వారికి మన వంతు బాధ్యతగా 50వేల రూపాయలు సహాయం అందించారు.



ప్రభాకర్ రెడ్డి త్వరగా కోలుకోవాలని మళ్లీ అందరితో సంతోషంగా గడపాలని మిత్రులందరుఅభిలాషించారుఈ కార్యక్రమంలో మిత్రులు కుర్తి రావులచెరువు గ్రామ సర్పంచ్ భగవంతు,శివ,గోవర్ధన్,కేశన్న గౌడ్, ఈదన్న,రాజేష్,తిరుమలేష్, గంగాధర్ రెడ్డి,తిమ్మరాజు, లోకేష్ రెడ్డి,ఫక్రుద్దీన్, ఓబులేష్,జయన్న,శంకర్ లు పాల్గొన్నారు. మిత్రునికి ఆపదలో మేమున్నామంటూ తోడ్పాటు అందించిన మిత్రులందరికీ మరొకసారి కృతజ్ఞతలు. నేను సైతం అంటూ మనకు భరోసానిస్తూ ఆర్థికంగా సహకారం అందించి ఆశీర్వదించిన గురువులు మక్బూల్ అహ్మద్ కి ప్రత్యేక కృతజ్ఞతలు. ఇదే స్ఫూర్తి ఇక ముందు కూడా కొనసాగాలని మన బ్యాచ్ మిత్రుల అందరి కి అన్నివేళలా అందుబాటులో ఉండే విధంగా సహకారం అందించాలని కోరుకుంటున్నాం.